# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్**



తిరుపతిలోని అంగిలికన్ చర్చ్ ఆఫ్ ఇండియా నందు సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్చ్ బిషప్ రేవ డా, వేదనాయగం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలంతా కులాల మతాలకు అతీతంగా ఎంతో భక్తి శ్రద్ధలతో అత్యంత ఉత్సాహంతో జరుపుకునే పండగే క్రిస్మస్, క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించడం అని అన్నారు. అనంతరం ప్రపంచ శాంతి కొరకు, ఆరోగ్యం కొరకు, అభివృద్ధి కొరకు, ప్రార్ధనలు చేశారు. చర్చిలో కేక్ కట్ చేసి పేదలకు, మహిళలకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించి, చీరలు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేదా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ దేవ క్రిష్టి, వెంకట చలపతి నగర్ సర్పంచి చిన్ని యాదవ్, డాక్టర్ శ్యామ్ కుమార్, పాస్టర్స్ రేవన్న, హేమంత్, సిస్టర్ చంద్రమ్మ, సంఘ పెద్దలు విశ్వాసు కులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

మంగళవారం | 26 డిసెంబర్ 2023 | పేజీలు 8




## అభివృద్ధి పై
## బహిరంగ చర్చ కు
# సిద్ధమా...

**స్థలం,టైం నువ్వు చెప్తావా...నన్ను చెప్పవంటావా...**

**బస్తీ మే సవాల్ అంటున్న ఎమ్మెల్యే వర్సెస్ మాజీ మంత్రి**

5లో..

**వేడెక్కుతున్న పలమనేరు రాజకీయం**

### లిడ్ క్యాప్ భూముల్లో
# అక్రమనిర్మాణం కూల్చివేత
## అధికారులు ఇప్పటికైనా స్పందించాలి
## : భూ పరిరక్షణ కమిటీ డిమాండ్



కూల్చిన భవన వద్ద లీడ్ క్యాప్ పరిరక్షణ కమిటీ, దళిత సంఘాల నేతలు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

పాత రేణిగుంట రోడ్డులోని లిడ్ క్యాప్ భూముల్లో అక్రమ నిర్మాణాలను లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ నేతలు, వివిధ దళిత సంఘాల నాయకులు కలిసి కూల్చిశారు. దళితుల కోసం కేటాయించిన భూమిలో కబ్జాదారులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలుసుకుని సోమవారం అక్కడికి చేరుకున్న పిసిసి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు రూరల్ తాహాసిల్దార్ సుబ్రహ్మణ్యం కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఆయన ఆదేశాలతో వీఆర్వో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం కట్టిన నిర్మాణాలను వివిధ దళిత సంఘాల నేతల తో కలిసి కూల్చివేశారు. ఈ సంద ర్భంగా లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ చైర్మన్ పి సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో కాలంగా భూ కబ్జాదారులు ఈ భూమిపై కన్నేసారన్నారు. వరుసగా సెలవులు రావడంతో బరితెగించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని, ఈ భూముల ...2లో...

## ముఖ్యమంత్రిని కలసిన
## వై ఎస్ ఆర్ వీర అభిమాని కాణిపాక పట్నం రాజ మాణిక్యం

వై ఎస్ ఆర్ ఆలయ నిర్మాణం, సేవకార్యక్రమాలు

వై ఎస్ ఆర్ పేరుతో సేవలు ను ముఖ్యమంత్రి కి విస్తరిస్తున్న మాణిక్యం

రాజ మాణిక్యం ను అభినందించిన ముఖ్యమంత్రి

వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆలయం దత్తకు తీసుకోండి.

వై ఎస్ ఆర్ ఆలయ అభివృద్ధి కి సహకారంకు ముఖ్యమంత్రి హామీ

జన్మం ధన్యం :వై ఎస్ ఆర్ వీర అభిమాని రాజ మాణిక్యం

**ఐరాల,(మేజర్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజక వర్గం తవణం పల్లి మండలం పరిధిలోని కాణిపాకం పట్నం గ్రామం లో స్థిర నివాసం ఉన్న వై ఎస్ రాజా శేఖర్ రెడ్డి వీర అభిమాని రాజ మాణిక్యం సోమవారం ఇడుపులపాయిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి కాణిపాక పట్నం గ్రామంలో నూతనంగా సొంత స్థలం లో 10 లక్షలు రూపాయలు సొంత నిధులు తో వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి ఆలయం నిర్మించి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పూజలు,సేవాకార్య క్రమాలు గురించి క్లుప్తంగా వివరించారు.అలాగే 2020 సంవత్సరం నుంచివై ఎస్ రాజశేఖర్ రెడ్డికి ప్రతి ఏడాది జులై 8 వతేది జయంతి, సెప్టెంబర్ 2 వతేది వర్ధింతి పర్వదినాలను పురష్కరించు కొని వేడుకలు నిర్వహించి వై ఎస్ ఆర్ విగ్రహానికి ప్రత్యేక అభిషేకం,పూజలు, చేసి అన్నదానం కార్యక్రమంచే వారిని వివరించారు. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి లు కారణంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆలయానికి తనవంతు సేవలు అందించలేకపోతున్నాని ఆలయాన్ని దత్తకు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ని కోరినట్లు రాజ మాణిక్యం తెలిపారు. ముఖ్యమంత్రి స్పందించి వై ఎస్ ఆర్ ఆలయ అభివృద్ధికి సహాయక సహారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు రాజ మాణిక్యం వెల్లడించారు. నిరుపేద కుటుంబానికి చెంది గ్రామీణ ప్రాంతంలో దివంగత మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలయాన్ని సొంత ...2లో...





**తిరుపతి లో గెలిచి పవన్ కళ్యాణ్ కు**

# బహుమతిగా ఇద్దాం

**- ఏకవాక్య తీర్మానం చేసిన జనసేన తిరుపతి నియోజకవర్గ కమిటీ**

**- తిరుపతిలో అభ్యర్థి ఎవరైనా గెలిపించుకుందాం**

**జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి, మేజర్ న్యూస్ :**

తిరుపతి అసెంబ్లీ సీటును గెలిచి పవన్ కళ్యాణ్‌కు బహుమతిగా ఇస్తామన్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్. సోమవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్ లో జరిగిన తిరుపతి నియోజకవర్గ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిలో జనసేన-టిడిపి అభ్యర్థిని గెలిపించాలని ఏకవాక్య ...2లో...

**అంగనవాడి సమస్యలు పరిష్కరించే వరకు**

## సమ్మె విరమించి ప్రసక్తి లేదు

**ఐఎఫ్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు రాయపనేని హరికృష్ణ**



**పలమనేరు మేజర్ న్యూస్**

రాష్ట్రంలో అంగనవాడి సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని ఐఎఫ్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు రాయపనేని హరికృష్ణ పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని ఐసీడీఎస్ ఆఫీస్ సవరణలో అంగన్వాడి వర్కర్స్ చేస్తున్న 14 వ రోజు సమ్మె లో ఐఎఫ్టియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం ఐ ఎఫ్ టి యు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్‌తో కలిసి సమ్మె లో పాల్గున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... అంగన్వాడీ వర్కర్లు హెల్పర్స్ చాలా ఇబ్బందులకు గురవుతున్న వైయస్సార్ సిపి ప్రభుత్వం చాలా చిన్న చూపు చూస్తుందన్నారు.14 రోజులు గడుస్తున్న మంత్రులు తూతూ మంత్రముగా చర్చల్లో దిగి ...2లో...

# లిడ్ క్యాప్ భూముల్లో అక్రమ నిర్మాణం...

(మొదటిపేజీ తరువాయి)

పరిరక్షణకు చుట్టూ కంచి వేయాలని కోరినా ఇప్పటివరకు పట్టించుకోలేదని వాపోయారు. గౌడపేర చిట్టిబాబు మాట్లాడుతూ కేవలం అధికారుల నిర్లక్ష్యంగానే భూకబ్జాదారులు ఇంతటి దుశ్చర్యకు పాల్పడ్డారన్నారు. తాము రెవెన్యూ అధికారులకు సమాచారం అందించేంతవరకు వారు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ భూముల చుట్టు కంచి వేయాలని డిమాండ్ చేశారు. ఆక్రమణదారులు ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని లేని పక్షంలో చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదిగ మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరాటపు సుధాకర్ మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం కేటాయించిన ఈ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత నుంచి అధికారులు తప్పించుకోవడం దారుణం అన్నారు. వీటి పరిరక్షణకు తాము చేస్తున్న విజ్ఞప్తులను రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ భవన్ కమిటీ ఉపాధ్యక్షుడు మాసారపు గోపి మాట్లాడుతూ కబ్జాదారులు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నా రెవెన్యూ అధికారులు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ భూములను కాపాడాలని జిల్లా కలెక్టర్కు, రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించామని అన్నారు. ఇప్పటికి వారు చర్యలు తీసుకొని కారణంగానే విలువైన ఈ భూములను కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాటయ్య, గంగాధరం, వివిధ దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలసిన...

(మొదటిపేజీ తరువాయి)

స్థలంలోసొంత నిధులతో నిర్మించి పూజలు, సేవాకార్య క్రమాలు నిర్వహించినందుకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అభినందిచినట్లు వారు తెలిపారు.డాక్టర్ వై ఎస్ ఆర్ ఆలయాన్ని నిర్మించ డానికి స్థలం కేటాయించడం లో ప్రభుత్వ అధికారులు సహకరించక పోవడం చేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో కాపురం ఉన్న సొంత ఇల్లు ను నెలమట్టం చేసి దివంగత మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆలయాన్ని నిర్మించడం వంటి విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసికెళ్లినట్లు వారు చెప్పారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి డం చేత నా జన్మం ధన్యం అయిందని వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి వీర అభిమాని రాజమణిక్యం మేజర్ న్యూస్ కు ఆనందోత్సావాన్ని వ్యక్తం చేశారు.

# అంగనవాడి సమస్యలు పరిష్కరించే వరకు...

(మొదటిపేజీ తరువాయి)

కాలయాపన చేస్తున్నారని వాపోయారు. ఇన్సూరెన్స్ విషయానికి వస్తే 50వేల నుండి లక్ష రూపాయలు చేస్తామని హెల్పర్స్ కు 20,000 ఇస్తుండగా 40 వేలు చేస్తామని చెబుతున్నారు కానీ జీతం విషయం కు వస్తే తెలంగాణలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ కు ఇచ్చే జీతాలు కన్నా ?1000 అదనంగా ఇస్తామని జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదని ఎన్ని రోజులైనా సరే అంగన్వాడీ సమస్యలు తీరే వరకు మా వేతనాలు పెంచే వరకు ఒక్క నెల కాదు రెండు నెలలు కాదు మూడు నెలలు అయినా కూడా మేము సమ్మె నుండి విరమిరించే ప్రసక్తి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రగతిసెల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు వి ఆర్ జ్యోతి జిల్లా నాయకురాలు వెంకటరత్న ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు శాంతి ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ పలమనేరు కార్యదర్శి వంటి పద్మా సమరసిల అంగన్వాడి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సరస్వతి శకుంతల సరోజ లక్ష్మి, వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు

# తిరుపతి లో గెలిచి పవన్ కళ్యాణ్ కు ...

(మొదటిపేజీ తరువాయి)

తీర్మానం చేశారు. అనంతరం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం కావాలని కోరారు. డివిజన్ ఇన్ చార్జ్ లతో పాటు బూత్ కమిటీలు ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఆలోచనలను, జనసేన సిద్ధాంతాలను గడపగడపకూ తీసుకెళ్లాలన్నారు. టిడిపి నాయకులు, కేడర్ తో సఖ్యతగా ఉండాలని సూచించారు. ఎన్నికలకు సమయం చాలా తక్కువగా ఉన్నందువల్ల ప్రతి జనసేన కార్యకర్త... ఒక సైనికుడిగా పనిచేయాలన్నారు. బూత్ లలో ఓటర్ల వివరాలను గుర్తించి వారికి పార్టీ సిద్ధాంతాలను వివరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఇంచార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర, జిల్లా,నగర కార్యవర్గ సభ్యులు, వార్డ్ అధ్యక్షులు జనసైనికులు వీరామహిళలు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల లో ఎమ్మెల్యే



**పలమనేరు మేజర్వ న్యూస్**

పట్టణంలోని నూతన, పాత సి ఎస్ ఐ మ రియు సెయింట్ లూయిస్ చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తమ పార్టీ నాయకులు తో కలిసి సోమవారం పాల్గొని క్రైస్తవ సోదరసోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు

# వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో బిజెపి నేత కోలా ఆనంద్,




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సూచనలు మేరకు "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం రామచంద్రపురం, సాంబయ్య పాలెం, శ్రీకాళహస్తి రూరల్ మండలం కమ్మకొత్తూరు, అక్కుర్తి పంచాయతీలు, ఏర్పేడు మండలం కృష్ణంపల్లి, జంగాలిపల్లి, రేణిగుంట మండలం కారకంబాడి, వెంకటాపురం పంచాయతీలలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి యాత్ర ప్రోగ్రామ్ ల్లో పార్టీ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులకు ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు, రేషన్ బియ్యం, హెల్త్ కార్డ్స్, అనేక కేంద్ర సంక్షేమ పథకాలు గురించి వివరించిన తరువాత వాటిని సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులను కోరారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ లబ్ధిదారులు తరుపున ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవా దాలతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా సెక్రెటరీ మరియు అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, కునాటి నాగరాజు, ధర్మారెడ్డి బొబ్బిలి రెడ్డి, ఈగల బాలజీ, మండల ఇన్చార్ కుప్ప ప్రసాద్, కందాటి మునిరాజ, కందాటి సుబ్బరామిరెడ్డి, ధర్మయ్య యాదవ్, పోలి సత్య, బొక్కసం యుగంధర్, కమ్మకోతురు ఈశ్వర్, గునకల వెంకటసుబ్బయ్య, పెద్దపాలెం రవి అచ్చారి, టి. గీతమ్మ, పెన్నలపాడు శివ, గంగారాం, కుమార్, కోట వెంకటేష్, రాజనేల, పుచ్చకాయల రమేష్ యాదవ్, శంకర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీలు, వీర్వోలు, మండల సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

## జి జే యం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



జి జే యం ఛారిటీ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న జి జే ఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్.

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. జి జే యం**

చారిటబుల్ ట్రస్ట్ సంస్థ 2024వ సంవత్సర క్యాలెండర్ను ఆ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ సోమవారం నగరంలోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ నందు గల జి జే యం చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం అవరణాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024వ సంవత్సరం సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తప్పక విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు, తెలుగుదేశం నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసెంబరు 26న పౌర్ణమి గరుడసేవ రద్దు

**తిరుమల మేజర్ న్యూస్,**

తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 26వ తేదీన పౌర్ణమి గరుడసేవను టీటీడీ రద్దు చేసింది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు జరుగుతున్న కారణంగా పౌర్ణమి గరుడసేవ ఉండదు. ఈ విషయాన్ని భక్తులు గమనించగలరు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:**

భారత దేశం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి వేడుకలను సోమవారం ఉదయం బిజెపి నాయకులు చిత్తూరు నగరంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో చిత్తూరు నగరం 65 వ బూత్ బిజెపి అధ్యక్షుడు షణ్ముగం ఆధ్వర్యంలో నగరవాసులకు 500 పూల మొక్కలను ప్రజలకు అందజేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వరనాయుడు మొక్కల పంపిణీని ప్రారంభిం చారు. అంతకు ముందు గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వాజ్ పాయ్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యన్పి వెంకటేశ్వరచౌదరి, బాబు, మస్తాన్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్ పాయ్ బహుముఖ ప్రజ్ఞాశాలి

### మాజీ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లా చిట్టిబాబు



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**

భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని మాజీ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లా చిట్టిబాబు పేర్కొన్నారు.సోమవారం నగరంలోని స్థానిక సంతపేట నందు గల రాగిమాను కూడలి వద్ద బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ 99వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లా చిట్టిబాబు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతు బడి పంతులు కొడుకు నుండి "భారతీయ జనతా పార్టీ" వ్యవస్థాపకులు గాను పూర్తికాలం ప్రధానమంత్రిగా పని చేసిన తొలి కాంగ్రెసేతర వ్యక్తిగా రికార్డులకెక్కి సంకీర్ణ ప్రభుత్వాన్ని కూడా తన పరిపాలన దక్షతతో సమన్వయం చేసుకుంటూ సమర్ధవంతంగా దేశ ప్రగతికి బాటలు వేసి రాజకీయాలకు అతీతంగా అందరి అభిమానాన్ని చూరగొన్న దివంగత మాజీ ప్రధానమంత్రి వర్యులు,భారత మాత ముద్దుబిడ్డ, భారతరత్న అటల్ బీహారి వాజ్ పేయి మూడు సార్లు ప్రధానమంత్రిగా పనిచేసిన వాజ్ పాయ్ తన కాలంలో అవినీతి రహిత పాలన అందించారు. దేశ రక్షణ రంగంలో అనేక మైలురాళ్ళు సాధించారు. దేశాన్ని స్వర్ణ చతుర్భుజితో నలువైపులా జాతీయ రహదారులు నిర్మించారు. కమ్యూనికేషన్ రంగంలోనూ అద్భుతమైన ప్రగతి సాధించారు. అందుకే వీరి జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 45 వ డివిజన్ ఇంచార్జ్ సుహాసిని, నాయకులు చల్లారి అమర్నాథ్ , పండరినాథ్ , ఓబీసీ మోర్చా నాయకులు శేఖర్, మిలటరీ కుప్పన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి షెకీనా చర్చిలో ఘనంగా క్రిస్మస్ ఆరాధనలు



**తిరుపతి, మేజర్ న్యూస్ :**

లోకరక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినము పురస్కరించు కొని తిరుపతి కె.బి.లే ఔట్ లోని షెకీనా చర్చి నందు పాస్టర్. అరుల్ అరసు గారి ఆధ్వర్యములో సోమవారం ఉదయం 7గ.ల నుండి మధ్యాహ్నం 12 గ.ల వరకు రెండు ఆరాధనలుగా జరిగాయి. క్రిస్మస్ గీతాలు, బైబిల్ పఠనము, పిల్లల నృత్యాలు, నాటికల ద్వారా యేసుక్రీస్తు జనన దృశ్యాలు జనులను ఆకట్టుకున్నాయి. పాస్టర్. అరుల్ అరసు క్రిస్మస్ సందేశమిస్తు పాపములోను, చీకటిలోను జీవించే ప్రజలను రక్షించుటకు క్రీస్తు రక్షకునిగా జన్మించడం శుభపరిణామంటు యేసుక్రీస్తు ద్వారా మానవాళికి నిత్య రక్షణ భాగ్యం కలిగినదని బోధించారు. వందలాది మంది క్రైస్తవులు, క్రైస్తవ వేతరులు పాల్గొని ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాక్షలు తెలుపుకొనిరి. క్రిస్మస్ కేకులు పంచిపెట్టడం జరిగినది.

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో హైదరాబాద్

# కళాకారులు నృత్యం

- దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో హైదరాబాద్ కు 40 మంది నృత్యం కళాకారులుతో ప్రదర్శించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని చిన్నారులను సన్మానించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ 40 మంది చిన్నారులు చాలా అద్భుతంగా నృత్యం ప్రదర్శించారు. వారికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. అదేవిధంగా చిన్నారులు అందరూ నృత్యం ఒకటే కాకుండా చదువులో కూడా రాణించాలని తెలియజేశారు. ఫోటో రైట్ అప్ హైదరాబాద్ కళాకారులతో దేవస్థానం చైర్మన్

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి".



**కుప్పం, మేజర్ న్యూస్ :**

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ నెల 28 నుండి మూడు రోజులు పాటు చంద్రబాబు కుప్పం పర్యటన నేపథ్యంలో సోమవారం సాయంత్రం కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి టీడీపీ శ్రేణులతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ సమావేశమయ్యారు. బాబు పర్యటన గురించి ఈ సందర్భంగా టిడిపి శ్రేణులతో ఆయన చర్చించారు.

## రేపు గంగమ్మ ఆలయంలో బహిరంగ వేలం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఈనెల 27వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మమత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారికి భక్తులు సమర్పించే చీరలు, రవికెలు సేకరణ లీజు హక్కు, అమ్మవారి ఫోటోలు, కీ చైన్లు వగైరాలు విక్రయానికి కౌలు హక్కు కల్పించనున్న సందర్భంగా ఈ బహిరంగ వేలం పాట చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ లీజు హక్కు డిసెంబర్ 27 నుంచి 2024 డిసెంబర్ 26వ తేదీ వరకు ఏడాది పాటు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు దేవస్థానం కార్యాలయం పనివేళల్లో సంప్రదించి వివరాలు పొందవచ్చని తెలిపారు.

## నేటి నుండి జిల్లాలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు :

**జిల్లా కలెక్టర్**

**తిరుపతి, మేజర్ న్యూస్ :**

ఈ నెల 26 నుండి 47 రోజుల పాటు జిల్లాలో 691 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర పండుగ వాతవరణంలో నిర్వహించేలా అందుకుతగ్గ ఏర్పాట్లు పూర్తియ్యా యని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో "ఆడుదాం ఆంధ్ర" క్రీడల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సాంప్రదాయ క్రీడల ఆటవిడుపుకు క్రీడాకారులు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్రికెట్, వాలీబాల్, కుడ్డీ, జో–లో, బ్యాడ్మింటన్ పోటీలకు సంబంధించి జిల్లాలో మొత్తం 1,53,423 మంది క్రీడాకారులు పోటీలో పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారని, అలాగే క్రీడాభిమానులు కూడా 15150 మంది నమోదు చేసుకున్నారు. జిల్లాలో మొత్తం 500 కు పైగా క్రీడల నిర్వహణకు మైదానాలు గుర్తించామనిలు నిమగ్నమయ్యారని తెలిపారు.

# పెద్ద పండుగ నాడు

# సూర్యనారాయణ హెూమంను ఇంటి పండుగలా జరుపుకుందాం.

## మకర సంక్రాంతి సందర్భంగా కుటుంబ బంధాలను కలుపుకుందాం

## గ్రామ పెద్దల సమావేశంలో లోకా ఫౌండేషన్ ప్రతినిధులు, సునీల్, లక్ష్మి, రమేష్.

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్**



మకర సంక్రాతి (పెద్ద పండుగ)ను పురస్కరించుకొని సంస్కృతి,సంప్రదాయంలను కాపాడుకుంటూ బందాలను బలపరచుకోవడానికి సూర్యనారాయణ హెూమం ను నిర్వహించుకుందాం అని గ్రామ పెద్దలతో లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి సునీల్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయంనుఅధ్యాత్మిక ఎదుగుదల మన అంతరంగానికి సంబందించినదని, దాని యొక్క ఫలితాలు మనం చూస్తూ ఉంటామని అన్నారు. మనం నివసించడానికి భూమి ఉండాలి,ఆ భూమిని మనం ఎంత కాపాడగలం,దానికి హాని కలుగకుండా ఏమి చేయగలమో, చేయగలగాలి అన్నారు.ఉదాహరణకు చుట్టు పక్కల గ్రామాలలో వినాయక చవితి నాడు మట్టి విగ్రహాలును నిమర్జనం చేయడం జరిగిందని తెలిపుతూ గుర్తుకు తెచ్చారు.ఇందులో భాగంగా మకర సంక్రాంతిని పురస్కరించుకొని బొప్పన రమేష్ సూచనల మేరకు గోవర్ధనపురంలోని లోకా ఫౌండేషన్ ప్రాంగణంలో సూర్యనారాయణ హెూమం నిర్వహించడానికి గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు.సంస్కృతి,సంప్రదాయంను పెంపొందించే విధంగా ప్రణాళిక రూపొందించడం అభినందనీయ అంశం అని,గంగిరెద్దులు,కోలాటలు, రంగవల్లులు,లాంటి సంప్రదాయమును వైభవంగా నిర్వహించెందుకు ముందుకు రావడం శుభ పరిణామం అని దామోదర్ రెడ్డి తెలిపారు.జ్ఞాన ప్రసూనా సమేత త్రయంబకేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో, పేదల కళ్యాణ వేడుకలకు,అందరికి ఉపయోగపడేలా చర్యలకు శ్రీకారం చుట్టాలని,బొప్పన మోహన మురళి తెలిపారు.యువతను సన్మార్గంలో నడిపేందుకు సరైన సూచనలు, సలహాలు,మానసిక వికాసం కొఅకు ప్రత్యేక చర్యలు కొనసాగించాలని గుత్తి త్యాగరాజు కోరారు.ప్రధాన మార్గాల్లో నిఘా వ్యవస్థ పై ద్రుష్టి సారించాలని యుగంధర్ రెడ్డి సూచించారు.రానున్న 2024 కొత్త సంవత్సరములో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతామని, అందుకు అందరి సహకారం ఉండాలి అని లోకా ఫౌండేషన్ ప్రతినిధి లక్ష్మి తెలిపారు.మకర సంక్రాంతి రోజున సూర్యనారాయణ హెూమం కు ప్రతి ఒక్క ఇంటి నుండి పూర్ణహుతిని తీసుకొచ్చి,హెూమంలో పాల్గొనే విధంగా అందరూ ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.ఎన్నో మంచి మాటలు వింటున్నామని,సాధన తోనే సన్మార్గ ప్రయాణం సాధ్యమని లక్ష్మి తెలిపారు. కుటుంబంలోని బంధాలు బలపడడానికే మనకు పండుగలు ఉన్నాయని,కుటుంబం బంధాల ద్వారా,సమాజ శ్రేయస్సు కూడా ముడిపడి ఉంటుందని తెలిపారు.సంక్రాంతి అంటే ముందులాగా ఇప్పుడు లేదని,నేటి కొత్త తరంలో ఆవు పిడక అంటే కూడా తెలియని పరిస్థితి కొనసాగుతుందని,భావి తరాల వారికి సంస్కృతి,సంప్రదాయం పట్ల అవగాహన కల్పించాలని,భోగి పండుగ ఎందుకు చేసుకుంటామో కూడా తెలుసుకొని,ప్రకృతి మేలు తలచే విధంగా భోగి మంటలు వేయాలి అని ఆమె సూచించారు.గొబ్బిల్లు కూడా చాలా విశేషం అయిందని, వైకుంఠ ఏకాదశి నుండి భోగి వరకు పెట్టె గొబ్బిలను ఎండబెట్టి,వాటిని భోగిలో వేయడం వలన,కొంత మేర ప్రయోజనం ఉంటుందని తెలిపారు.లోక కళ్యాణం కొఅకు అంటే మనిషికి,మనిషికి మధ్య బంధం పెరగడం కోసమే పండుగ వాతావరణం ఉపయోగపడుతుందని,ఇందుకు ప్రతి ఒక్కరిని తమ ఇంటి కార్యక్రమంలాగా పాల్గొని సూర్యనారాయణ హెూమంను జయప్రదం చేయాలని,తమ మనో వాంచ ఫలాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు జ్యోతి,చంద్రారెడ్డి,శ్రీధర్ రెడ్డి, జడ్పీటీసీ కుందాం వెంకటేశ్వర్లు,కల్లూరి బాలసుందరం, వాడస్వామి, గ్రామ పెద్దలు,పురోహిత,అర్చకులు,గ్రామస్తులు,మీడియా మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

కుప్పం నియోజకవర్గంలో రైతులపై దాడి ఘటనపై

# రాష్ట్ర డీజీపీకి టీడీపీ

# అధినేత చంద్రబాబు లేఖ.

## - రైతులపై దాడి చేసిన వైసీపీ నేతలపై

## చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రశ్నిస్తూ

## లేఖ రాసిన చంద్రబాబు.

**కుప్పం మేజర్ న్యూస్**

కుప్పం నియోజకవర్గంలో రైతులపై దాడి ఘటనపై రాష్ట్ర డీజీపీకి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాసారు. లేఖలో పేర్కొన్న అంశాలు. వైఎస్సార్సీపీ గూండాల దాడుల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, మహిళలు వంటి బలహీన వర్గాలు టార్గెట్ అవుతున్నారు.గుడుపల్లె మండలం చీకాటిపల్లి పంచాయతీ వెంకటాపురంలో అధికార వైఎస్సార్సీపీ గూండాలు అమాయక రైతులపై దాడి చేశారు.వైసీపీ నేతల గూండా చర్యల వల్ల నియోజకవర్గంలో శాంతి భద్రతల సమస్యలు తరుచూ తలెత్తుతున్నాయి.వైసీపీ గూండాలు రైతులపై నిన్న సాయంత్రం 5 గంటలకు దాడి చేస్తే ఇప్పటికీ నిందితులను అరెస్టు చేయలేదు. వైఎస్సార్సీపీ జడ్పీటీసీ కృష్ణమూర్తి బాధితుల పట్టా భూమిలో అక్రమంగా రోడ్డు నిర్మాణానికి ప్రయత్నించారు.తమ భూమి గుండా రోడ్డు వేయడాన్ని రైతులు, భూ యజమానులు వ్యతిరేకించారు.జెడ్పీటీసీ కృష్ణమూర్తి అనుచరులతో కలిసి చేసిన దాడిలో గాయపడిన రైతులు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడికి కారణమైన దోషులను వెంటనే అరెస్టు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలి.బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు నష్టపరిహారం కూడా అందించాలి అని లేఖ లో పేర్కొన్నారు.

# రుద్రభూమిని పరిశీలించిన గ్రామపెద్దలు

## సరిచేసుకుందాం అంటూ

## ఏకాభిప్రాయం

**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్.**



వరదయ్యపాలెం రుద్రభూమి(స్మశానం)స్థలంను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం నాడు పరిశీలించారు.రుద్రభూమి స్థలం1.25 ఎకరాలు ఉందని,హద్దులు గుర్తించి,తదుపరి చర్యలు గై కొనుటకు చర్చలు జరిపారు.ఈ సందర్భంలో గతంలో రాజేష్ పారిక్ సహకారంతో చేతి పంపు కోసం బోరు వేశారని తెలియజేస్తూ,గది నిర్మాణం కొఅకు కొంత ప్రణాళిక చేపట్టడం జరిగిందని పృథ్వి రవి గుర్తుకు తెచ్చారు.గతంలో అనుకున్న విధంగా గది నిర్మాణం చేపట్టాలని,అందుకు గ్రామస్తులు,యువత సహకారం తీసుకోవాలి అని బొప్పన తిలక్ బాబు సూచించారు.వీలైనంత త్వరగా కార్యాచరణ చేపట్టాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.సర్వే జరుపడానికి,చదును చేయడానికి వీలైనంత త్వరలో చర్యలకు పునుకుందామని దామోదర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొప్పన మోహన్ మురళి,పన్నెం నిర్మల్,మాడస్వామి,,కాంతిలాల్,కే గోపాల్,పెరిశెట్ల ఉదయ్,బుర్రా కృష్ణమూర్తి,కల్లూరి యుగంధర్, పన్నెం శేఖర్,కల్లివెట్టు శేఖర్(శేఖర్ మెడికల్స్),ఎన్.వెంకటేశ్వర్లు,నాప వాసు,వలస శ్రీను,మోహన్ రావు,చంద్రశేఖర్,మన్నెం సామ్రాట్,కాట్నకుమార్, కల్లూరు నారాయణ,మన్నెం బుషేంద్ర,గోదారి వెంకట మోహన్, పీవీ రమేష్,కల్లూరి వెంకటేశ్వర్లు,భాస్కర్,యన్నం భగవాన్,కేవీవెంకటేష్,కీర్తి గోపాల్,కట్టా గిరిబాబు,గుత్తి త్యాగరాజు,మీడియా నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం

**తిరుపతి, మేజర్ న్యూస్ :**



తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి మాతృమూర్తి పులిగోరు నాగరత్నమ్మ 22వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం బండ్ల వీధిలో సుమారు 500 మంది పేదలకు, నిరాశ్రయులకు పులిగోరు మురళీకృష్ణ రెడ్డి స్నేహితులు, బండ్ల వీధి యూత్అన్నదానం చేశారు. అంతకు మునుపు బండ్ల వీధిలో ఉన్న పులిగోరు నాగరత్నమ్మ పేరిట ఉన్న శిలాఫలకం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ఆర్ సి మునికృష్ణ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్లు ఆర్ మునిరామయ్య, బాలసుబ్రమణ్యం రెడ్డి, బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు బాబ్జి, టౌన్ బ్యాంకు రిటైర్డ్ ఎండి చంద్రారెడ్డి,దుగ్గల సుబ్బు, గంజి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం
26 డిసెంబర్ 2023

# రూ.8 కోట్లతో
# రామాపురం రహదారికి మహర్దశ

### తుడా, ఆర్ అండ్ బి భాగస్వామ్యం..
### భూమిపూజ చేసి ప్రారంభించిన..
### చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్**

తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం నుంచి రామచంద్రాపురం మండలం గంగిరెడ్డి పల్లి వరకు ఉన్న రహదారికి మహర్ధశ పట్టనుంది. డబుల్ రోడ్డు పనులకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. స్వయంగా జేసీబీ ఎక్కి బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. తిరుపతి రూరల్ మండలం శరవేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోంది. ఈ క్రమంలో అధ్వాన్నంగా ఉన్న రహదారులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సంకల్పించారు. తుడా, ఆర్ అండ్ బి భాగస్వామ్యంతో రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టారు. తుడా నుంచి రూ.4 కోట్లు, ఆర్ అండ్ బి నుంచి రూ.4 కోట్ల నిధులను బీటీ రోడ్డు నిర్మాణానికి కేటాయించినట్లు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. పూతలపట్టు – రేణిగుంట జాతీయ రహదారి నుంచి గంగిరెడ్డి పల్లి వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు పనులు రెండు దశల్లో చేపట్టనున్నట్లు వివరించారు. రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణ ఇప్పటికే జరిగిన నేపథ్యంలో మొదటి దశలో జాతీయ రహదారి నుంచి స్వర్ణముఖి వరకు, రెండో దశలో గంగిరెడ్డి పల్లి వరకు రోడ్డు నిర్మాణం ఉంటుందన్నారు. ఈ మార్గం అభివృద్ధికి కృషి చేస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి వాహనదారులు, ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారు సుభగిరికి తుడా ఛైర్మెన్ సూచించారు. వరద ఉధృతికి దెబ్బ తిన్న బ్రిడ్జి ల నిర్మాణ అంచనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలో నిధుల కేటాయింపు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం, రామచంద్రాపురం మండలం కు చెందిన నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల దాడిలో పంట లు
## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..
## రైతులు కన్నీరు మున్నీరు

**కల్లూరు మేజర్ న్యూస్.**



చిత్తూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో ఏనుగుల దాడులు పంట పొలాలను ధ్వంసం చేసిన పరిస్థితులు పులిచెర్ల మండలంలో కురవపల్లి ,బండారు వారి పల్లి, కమ్మపల్లి గంటా వారి పల్లి ,దేశి రెడ్డి గారి పల్లి ,బాలి రెడ్డి గారి పల్లి తదితర గ్రామాల్లో ఇటీవల కాలంలో రైతులు పండించిన టమోటా ,వరి ,అరటి మామిడి తదితర పంటలను అటవీ ప్రాంతాల నుండి గుంపులుగా ఏనుగులు పంట పొలాల పైన దాడి చేసి రైతులను పలు రకాలుగా నష్టపరచడం జరిగింది. అదేవిధంగా పులిచెర్ల మండలం పాపి రెడ్డి గారి పల్లి కి చెందిన రైతు మస్తాన్ దాడులు చేసి చంపి వేయడం జరిగింది. అటవీ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి ఏనుగుల దాడుల్లో నష్టపోయిన రైతులకు పరిహారాన్ని చెల్లిస్తామని చెప్పినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు. అదేవిధంగా ఏనుగుల దాడిలో మరణించిన మస్తాన్ కుటుంబానికి 5 లక్షల రూపాయలను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అందించడం జరిగింది. ఈ నేపథ్యంలో పులిచెర్ల మండలంలో ఏనుగుల దాడిలో పంటలను కోల్పోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు ఎదురుచూస్తున్నారు.

### పుంగనూరు నియోజకవర్గంలో
# ధర్నాలకు దూరంగా అంగన్ వాడి వర్కర్లు...

**కల్లూరు మేజర్ న్యూస్.**

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆరియర్స్ ,పిఎఫ్, సదుపాయాలు కల్పించాలని ధర్నాలు చేస్తుంటే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో అంగన్వాడీ వర్కర్లు మాత్రం ధర్నాలకు దూరంగా ఉండటం జరుగుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్ వాడి వర్కర్లు ఆయా మండల ,జిల్లా కేంద్రాలలో భారీ ఎత్తున ధర్నాలు చేపడుతుంటే పుంగనూరు నియోజకవర్గంలో మాత్రం అన్ని మండలాల్లో అంగన్వాడీ కేంద్రాలు యధావిధిగా అంగన్వాడి వర్కర్లు విధులు నిర్వర్తించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నది. అంగన్వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది చాలీచాలని జీతాలతో తమ కుటుంబాలను పోషించడం జరుగుతున్నదని అంగన్వాడీ సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. నియోజకవర్గంలో అంగన్వాడీ సిబ్బంది ధర్నాలు చేపడితే పరిస్థితులు విభిన్నంగా ఉంటాయన్న అభద్రతాభావంతో అంగన్వాడీ సిబ్బంది వెనుక అడుగు వేయడం జరుగుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సిబ్బంది ధర్నాలు చేపడుతుంటే, పుంగనూరు నియోజకవర్గంలో పులిచెర్ల ,సోమల, సదుం ,చౌడేపల్లి , పుంగనూరు రొంపిచర్ల,మండలాల్లో మాత్రం అంగన్వాడీ వర్కర్లు మౌనం పాటిస్తూ యధావిధిగా అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాసం అవుతున్నది.

# అటల్ బిహారీ వాజ్ పాయి జయంతి ఘనంగా నివాళులు
## - బిజెపి నేత కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**




భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, నూకల మధుకర్ జీ సూచనలతో శ్రీకాళహస్తి పట్టణం బేరివారి మండపం కూడళ్ళలో సోమవారం మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్ పాయి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి మరియు శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయనకు ఘనంగా పూష్పాజిలి ఘటించారు. తదుపరి చిత్రపటానికి పూష్పాలు చల్లుతూ జోహార్లు అర్పించారు. అక్కడే భారతీయ జనతా పార్టీ జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ భారత దేశానికి ప్రధానులుగా పనిచేసిన వారిలో ఉత్తమ ప్రధానిగా అందరి మన్ననలు పొందిన అటల్ బిహారీ వాజపేయి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గ్వాలియర్ లో డిసెంబరు 25న జన్మించారు. అటల్ బిహారీ వాజపేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన తొలి నాయకుడుగా, అవినీతి రహిత ప్రధాన మంత్రి గా ఆజన్మ బ్రహ్మాచారి అటల్ జీ అని కోలా ఆనంద్ కుమార్ వ్యాఖ్యనించారు. వాజపేయి తన వాగ్దాటి, సంస్థాగతమైన నైపుణ్యాల కారణంగా ముఖ్య నేతగా ఎదిగారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా, అది 13 రోజులకే పరిమితమైనది. 1998లో రెండవసారి 13 మాసాలు పాలించారు. 1999లో 5 సంవత్సరాలు పదవిలో ఉన్నారు. 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. వారి ఆశయాలు సాధనా కోసం నరేంద్రమోదీ జీ గ్రామస్వరాజ్య అభ్యుదయ కొరకు వికసిత్ భారత్ సంకల్ప యాత్రను దేశంలోని అన్ని చోట్ల కార్యక్రమాలు నిర్వహిస్తు నరేంద్రమోదీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు కండ్రిగ ఉమ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, శ్రీమతి ఉమ సింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు కోనేటి అయ్యప్ప, మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢీల్లీ కుమార్, సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు లింగాబత్తిన గోపాల్, మన్నసముద్రం చెంగల్రాయ రెడ్డి, సీనియర్ నాయకులు సొట్ట సుకుమార్, కన్నా వెంకటేశ్వర్లు, జి.వి. అమరనాథ్, పిళ్ళారి బతినయ్య, ఘట్టమనేని కృష్ణమూర్తి, ఇమ్మిడీశెట్టి మోహన్, పగడాల ప్రతాప్, కలపాటి మోహన్, సీరిపురం సుధాకర్, సజ్జ హరీష్, తిరువీధుల రాజనరసింహులు, అబ్దుల్లా ఖాన్, నాని, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పేదల మధ్య క్రిస్మస్ పండుగ జరుపుకున్న...
## -యువ నాయకుడు ఆనగంటి హరిక్రిష్ణ
## -నూతన సంవత్సరంలో రాజకీయ రంగ ప్రవేశం ఉంటుందంటూ భరోసా

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:**



మాజీ మంత్రి, రాజకీయ ఉద్దండ రాలు గుమ్మడి కుతూహలమ్మ తన 50 ఏళ్ల జీవితాన్ని పేద మధ్య తరగతులకు ఎనలేని సేవలో అందించడం జరిగింది.. ఆ అభివృద్ధిని కొనసాగించడానికి సంక్రాంతి నుంచి ఒక పెద్ద పార్టీ ద్వారా రాజకీయ రంగ ప్రవేశం ఉంటుందని రాజకీయ యువ నాయకుడు ఆనగంటి హరికృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని డీకే మరిపల్లి గ్రామంలో ఉన్న చర్చిలో పేదలకు నూతన వస్త్రాలతో పాటు, బియ్యం, ఇతరత్రా నిత్యవసరాలు సర్పంచ్ సురేష్, నాయకుడు డి ఎస్ బాబు ఆధ్వర్యంలో 150 కుటుంబాలకు పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్రిస్మస్ను పురస్కరించుకొని చర్చిలో కొత్తపల్లి పాస్టర్ రేట్ అధినేత పాస్టర్ ఆబెల్ ప్రభు ఆధ్వర్యంలో ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా క్రిస్మస్ క్రీస్తు ప్రేమికుల ఎదుట భారీ కేక్ కట్ చేసి పిల్లలకు, లకు పంచిపెట్టారు. అనంతరం సర్పంచ్ సురేష్, డి ఎస్ బాబు ఆధ్వర్యంలో హరికృష్ణ ను సన్మానించారు. అనంతరం హరికృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రజలు తన నాయకత్వాన్ని అభిలాషిస్తున్నారని, త్వరలో నెరవేరుతుందని తెలిపారు. తన రాజకీయ రంగ ప్రవేశంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని మార్గదర్శకంగా ఎంచుకుంటానని పేర్కొన్నారు. రాజకీయం ఉన్న లేకపోయినా తన దాత్రిత్యం ఎన్నటికీ కొనసాగిస్తానని చెప్పారు. రిజర్వుడ్ నియోజకవర్గంలో అంబేద్కర్ ఆశయాలను అమలుపరిచి ,అభివృద్ధికి దిశా నిర్దేశం చేసి మార్గదర్శకుడిగా ఉంటానని మాటిచ్చారు. ఆ అవకాశం త్వరలో నెరవేరుతుందని... అమ్మ చాడల్లో నడిచి నియోజకవర్గ అభివృద్ధి శాసనంగా ఉంటానని క్రిస్మస్ సందర్భంగా అభయమించారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆయనకు మంగళహారతులతో దిష్టి తీసి స్వాగతం పలికారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు..















**తిరుమల మేజర్ న్యూస్,**

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో, సుప్రీం కోర్టు బి.వి. నాగరత్న , రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృపా సాగర్ , జస్టిస్ సురేష్ రెడ్డి , ,విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్ కుమార్ రెడ్డి , చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్టోరియా గోరి , కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హేమ లేఖ , డైరెక్షన్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆఫ్ సుదర్శన్ రెడ్డి , ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ , భారాస ఎంపీ కవిత మాలోత్ వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# అభివృద్ధి పై బహిరంగ చర్చ కు సిద్ధమా...

## స్థలం,టైం నువ్వు చెప్తావా...నన్ను చెప్పావంటావా...

## బస్తీ మే సవాల్ అంటున్న ఎమ్మెల్యే వర్సెస్ మాజీ మంత్రి

## వేడెక్కుతున్న పలమనేరు రాజకీయం

**పలమనేరు మేజర్ న్యూస్**

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి వైసిపీ నాయకుల మధ్య రాజకీయం రసవత్తరం గా మారింది. అభివృద్ధి మా హయాంలో జరిగింది అంటూ మాజీ మంత్రి అమర నాథ్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఇరువురు మధ్య వాడి వేడి మాటలతో నియోజకవర్గం లో రాజకీయం వేడెక్కింది. నిన్నటి రోజు అనగా ఆదివారం వీకోట మండలం జౌనిపల్లి గ్రామంలో తేదేపా పలమనేరు నియోజకవర్గ ఇంచార్జి,మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటే కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నిర్మించిన రోడ్డులు టిడిపి హయాంలో మంజూరు చేయటం జరిగిందని తన దైన శైలి లో ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడిన మాటలకు కౌంటర్ గా సోమవారం పట్టణంలో ని ఎమ్మెల్యే కార్యాలయం లో ఎమ్మెల్యే వెంకటేగౌడ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నాకు దమ్ముంది.. నీకు దమ్ముంటే ప్లేస్, డేట్ చెప్పాలని మాజీమంత్రి అమరనాథ రెడ్డికి ఎమ్మెల్యే వెంకటే గౌడ సవాల్ విసిరారు. మాజీమంత్రి వీకోట మండలం జౌనిపల్లిలో మాట్లాడుతూ దమ్ముంటే నా ముందుకొచ్చి మాట్లాడాలని మీసాలు మెలేసి మాట్లాడరన్నారు. కొన్నిరోజుల పాటు ఎవరు ట్రిమింగ్, సేవింగ్ చేసుకోకపోతే మీసాలు అందరికీ వస్తాయని, ఇప్పటికే నా దమ్ము ఏంటో 2019 ఎన్నికల్లో చూపించానని, త్వరలో జరిగే 2024 ఎన్నికల్లో కూడా చూపిస్తానన్నారు. ఇప్పటికే ఎన్నోసార్లు మీడియా ముఖంగా నువ్వు మాటలకు నేను ఎన్నోసార్లు సవాల్ విసిరా నా సవాల్లను స్వీకరించకపోగా దొంగలా దాక్కొని తిరిగావని ఎద్దేవాచేశారు. రేపు సాయంత్రం 6 వరకూ నీకు టైం ఇస్తున్నానని, ఆ తరువాత నేను టైం చెప్పాల్సి వస్తుందని అన్నారు. చిత్తశుద్ధి లేని మాటలు మాట్లాడుతూ ఒక్కొక్క చోట ఒక్కోలా మాట్లాడుతున్నావని అన్నారు. మీ ప్రభుత్వం హయాంలో ఒక్క రోడ్డు అయినా చేసింటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. తప్పులు చెప్పే బతుకు ఎందుకు బతుకుతున్నావ్ అంటూ తీవ్రంగా మండిపడ్డారు. పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు,నాయకులు పాల్గున్నారు.

# డిప్యూటీ సీఎం పై అసత్య ఆరోపణలు తగవు

## మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి

**పెనుమూరు... మేజర్ న్యూస్...**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామిపై కొందరు స్వార్థ రాజకీయ నాయకులు ఆరోపణలతో అసత్య ఆరోపణలతో దిగజారిన మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని అలాంటి వారికి ప్రజలే సరైన సమాధానం ఇచ్చే సమయం ఆసన్నం ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పెనుమూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యాలయంలో విలేకరుల సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి పై అసత్య ఆరోపణలతో, వాట్సాప్ ,ఫేస్బుక్ గ్రూపుల్లో పోస్టులు పెడుతు డిప్యూటీ సీఎం ప్రజల్లో వ్యతిరేకత తీసుకురావాలని కొందరు స్వార్థ రాజకీయ నాయకులు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వారన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని పెనుమూరు మండలంలోఏ ఎమ్మెల్యే , నాయకుల్లో చేయని అభివృద్ధి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి చొరవతోనే నేడు మండలంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని వారు అన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్ మాట్లాడుతూ మండలంలోని కొందరు స్వార్థ రాజకీయ నాయకులు డిప్యూటీ సీఎం కి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ లేదని అసత్య ఆరోపణలతో ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. గంగాధర్యంలో నియోజకవర్గంలోని పెనుమూరు మండలంలో నేడు పదవులు అనుభవిస్తున్న ఎంపీపీ, జడ్పీటిసి, ఎంపీటీసీలకు బి ఫామ్ లో ఇచ్చిన నారాయణస్వామి పై తప్పుడు ప్రచారాలతో ఈసారి ఎన్నికల్లో నారాయణస్వామి ఎమ్మెల్యే టికెట్ లేదని మరో వ్యక్తికి ఇస్తున్నట్లు ఆ వ్యక్తితో గ్రామాల్లో పర్యటించడం వాళ్ల నీచ రాజకీయానికే నిదర్శనం అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పార్టీ అధిష్టానం ఆదేశాలతో నే నారాయణస్వామి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత ఆయనకి దక్కిందన్నారు. మండల ప్రజల కోరిక మేరకు ఏళ్ల తరబడి సమస్యలుగా మారిన బస్టాండ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు, మండలంలోని కలిగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానం లో విలీనం చేయడం, గంగాధర్ లో నియోజకవర్గంలోని రెండు మండలాల్లో 50 పడగల ఆసుపత్రి మంజూరుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వద్ద నుండి ఇలాంటి ఎన్నో అభివృద్ధి పనులు తీసుకురావడం జరిగిందన్నారు. అధిష్టానం ఎవరికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తారు ఇవ్వరో అన్నది అధిష్టానం నిర్ణయం మేరకే ఉంటుందని ఎవరు వచ్చినా కూడా పార్టీ ప్రతిష్ట కోసం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యమత్యంగా పనిచేసే పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించుకునే దిశగా ఆలోచించాలని, ఇలాంటి నీచ రాజకీయాలతో ఒకరిపై ఒకరు బురద చల్లుకోవడం మానుకోవాలని వారు హితము పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, మండల సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, యత్తిఈశ్వర్ నాయుడు, హరికృష్ణ, నరసింహారెడ్డి, రామకృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ కు తుడా ఛైర్మెన్ విరాళం



తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ : సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ 2023-24 మహిళల వాలీబాల్ టోర్నమెంట్ కు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రూ.1 లక్ష విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు తుమ్మలగుంట వారి నివాసంలో సోమవారం విరాళం చెక్కును శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధికారులకు అందజేశారు. ఈ నెల 27 నుంచి 31 వరకు శ్రీపద్మావతీ మహిళా విశ్వవి ద్యాలయం ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సారా సరోజినీ, ప్రొఫెసర్ అరుణ ఆహ్వానించారు. ఈ మొత్తాన్ని టోర్నమెంట్ నిర్వహణకు ఖర్చు చేయాలని ఆయన సూచించారు. ఈ టోర్నమెంట్ లో కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి మొత్తం 91 జట్లు పాల్గొంటాయని యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

## ఇల్లు దగ్ధం..



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: వెదురుకుప్పం మండలం దిగుబల్లాలు పంచాయతీ వైయస్సార్ ఎస్పీ కాలింగ్ చెందిన కళావతి ఇల్లు ఆదివారం రాత్రి దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. కళావతి, సెల్వ కు చెందిన ఇంటిలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఉన్నట్లుండి మంటలు వ్యాపించాయి. బాధితులు అరుపులతో పరుగులు తీశారు. గ్రామస్తులు మంటలను అదుపు చేసే ప్రయత్నంలో ఇంటిలోనే వస్తువులు దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు. ఇంటిలో ఉన్న 40000 నగదు 10 గ్రాముల బంగారు, ఫ్రిడ్జ్, కుట్టు మిషన్, మంచం, బీరువా, నిత్యవసర వస్తువులు దగ్ధమైనట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పలువురు ముందుకు వచ్చారు. పచ్చి కాపురం లోని శ్రీలక్ష్మి ఎలక్ట్రానిక్స్ అండ్ మొబైల్స్ ఫర్నిచర్స్ యజమాని ప్రసాద్ బాధిత కుటుంబానికి 5000 రూపాయలు నగదును అందజేశారు. దేవలంపేట సమీపంలో ఉన్న సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ నగదు తో పాటు వంట పాత్రలు, బెడ్ షీట్లు, కూరగాయలు అందజేశారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు

## సేవే మార్గం-సేవే లక్ష్యంగా వాచ్ మెన్ ఆశయం..

### - దాతల సహాకారం తో దుప్పట్లు పంపిణీ చేసిన వెంకట్రమణ

చౌడేపల్లి, మేజర్ న్యూస్ : అతను ఒక చిరుద్యోగి సమాజ సేవా చేయాలని తపన అతని ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదు అయినా సమాజానికి ఏదో చేయాలని ఆశ పడుతూ తన తోటి మిత్రులను తెలిసిన వాళ్లను డొనేషన్స్ అడిగి తీసుకొని గత 20 సంవత్సరాలుగా క్రిస్మస్ రోజున దాదాపు 200 మందికి దుప్పట్లు పంపిణీ చేస్తూ అక్కడ వచ్చిన వారికి అన్నదానం చేస్తున్నాడు. నేడు క్రిస్మస్ సందర్భంగా ఈరోజు దాదాపుగా 150 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వాట్ నైట్ వాచ్ మెన్ వెంకటరమణ తో పాటు ఆయన సతీమణి శాంతమ్మ కుమారుడు దేవేంద్ర కుమార్ కోడలు బిందు ప్రియా రెండవ కుమారుడు విజయ్ కుమార్ కోడలు మౌనిక పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాకారాలు అందించిన ప్రాథమిక ఆరోగ్య కేందం సీనియర్ అసిస్టెంట్ పి.రెడ్డెప్ప రెడ్డి, 108 గణేష్ 108 చిట్టి మరియు బోయకొండ ఎఫ్ ఎం ఓ పుష్ప ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. చౌడేపల్లి బోయకొండ బుటకపల్లి సంబంధించిన బడుగు బలహీనవర్గాల వారికి 150 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమం లో వెంకట్రమణ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్ ,సీనియర్ అసిస్టెంట్ పి.రెడ్డెప్ప రెడ్డి,పి. హెచ్ యన్ కృష్ణవేణమ్మ,108 గణేష్,చిట్టి,ఫార్మసిస్ట్ జయమ్మ,ఆశ కార్యకర్త అనూరాధ,స్వీపర్ వసంతమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు మరువలేనివి



కుప్పం,మేజర్ న్యూస్: భారత ప్రధానిగా దేశాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లిన మాజీ ప్రధాని అటలబిహార్ వాజ్‌పేయి సేవలు మరువలేనివని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తులసీనాథ్, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శివశంకర్ లు అన్నారు.భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతిని పురస్కరించుకొని కుప్పం నియోజకవర్గంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతిపక్ష నేతగా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా, ప్రధానిగా అటల్ బిహారీ వాజ్‌పేయి అందించిన సేవలు ఎన్నటికీ మరిచి పోలేమన్నారు. వాజపేయి దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గుర్తు చేసుకున్నారు. పలు గ్రామాలలో వాజపేయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.భారత దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి గారి జయంతి సందర్భంగా కుప్పం విక్టరీ స్కూల్ నందు కుప్పం భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం చేసి ఆయన గురించి స్మరించుకుంటూ ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తులసీనాథ్, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శివశంకర్ , కుప్పం భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎం ప్రభాకర్, కుప్పం మండల అధ్యక్షులు వడివేలు, అసెంబ్లీ కో కన్వీనర్ ఎం.ఎస్ బాట్రాయన్, మాజీ ఓబీసీ అధ్యక్షులు అశోక్, ఏ. మునిరత్నం, ముత్తు కుమార్, ఎస్. మణివాదర్, భరత్ కుమార్, తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జన్మదిన వేడుకలు



కార్వేటి నగర్ మేజర్ న్యూస్ : కార్వేటి నగర్ లో ఉన్న బిజెపి కార్యాలయంలో ప్రధానమంత్రి శేషులు అటల్ బీహార్ వాజ్పేయి జన్మదిన వేడుకలు కార్వేటినగరం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి జన్మదిన పురస్కరించుకొని సుపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఆనాడు శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారు తీసుకున్నటువంటి విప్లవాత్మకమైన పరిపాలన విధానాలు నేటికీ అత్యద్భుతమైనటువంటి ఫలాలను అందిస్తున్నది. వారి స్ఫూర్తితో ఎన్నో అద్భుతమైన పరిపాలన విధానాలను నేటికిని భాజపా అమలు పరచగలుగుతున్నది. ప్రపంచంలోనే అత్యంత పెద్ద రాజకీయ పార్టీలను అత్యధిక సభ్యత్వాన్ని కలిగి ఉన్న పార్టీ గాను కీర్తించబ డుచున్నది. వారి స్ఫూర్తిని ధ్యేయంగా తీసుకొని నేటికిను వాటిని అమలు పరుస్తూ, గౌరవనీయులైన మన ప్రధాన మంత్రులు శ్రీ దామోదర్ మోడీ పరిపాలనను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి యువ మోర్చా, మహిళా మోర్చా, కిసాన్ మోర్చా సభ్యులు మరియు మండల కార్యవర్గ సభ్యులు, వివిధ పదాధికారులైన కుమార్ రాజు, సోమశేఖర్ విశ్వనాథం వి ద్రాక్షాయని, వెంకటేశు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



చౌడేపల్లి(మేజర్ న్యూస్) : మంచి మార్గము నడిపించే వాడే క్రీస్తు, క్రీస్తు ఆశీస్సులు ఉంటే హాయిగా ఉండగలం, క్రిస్మస్ పండుగ సందర్భంగా చౌడేపల్లి లో ఉన్న రత్నారెడ్డి పాస్టర్ గారి చర్చిలో క్రిస్మస్ పండుగ ఘనంగా జరిగింది ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చిన్నారుల ఆటపాటలతో క్రీస్తుని ఆరాధిస్తూ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగింది ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేస్తూ పాపుల రక్షకుడు ఏసుక్రీస్తు ప్రభువు అని సర్వ మానవాళికి నిజ దేవుడు ఏసుక్రీస్తు అని క్రీస్తుని నమ్మిన వారు నుంచి దూరమవుతున్నారని క్రీస్తు సన్నిధికి వెళితే ప్రేమ ఆప్యాయత అనురాగం ప్రతి ఒక్కరిలో అలవర్చు కొంటున్నారని భూమి మీద పాపం పెరుగుతుందని అందువల్లే యేసుక్రీస్తు ప్రభువు దేవుడు మానవ రూపంలో జన్మించి పాపుల నుండి రక్షణ కల్పించే దేవుడిగా ఒక్క ఏసుక్రీస్తు ప్రభువే ఉన్నారని క్రీస్తుని నమ్మిన వారు ఎవరు పాడవలేదని క్రీస్తు సన్నిధికి వస్తే సంతోషం మనశ్శాంతి దొరుకుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాకు ఏర్పాట్లు పూర్తి..

చౌడేపల్లి(మేజర్ న్యూస్) : ఆడుదాం ఆంధ్ర అనేది క్రీడలను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక క్రీడా కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, గుర్తించదగిన క్రీడలను గుర్తించడం వాటికి శిక్షణ ఇవ్వడం, అవార్డులతో క్రీడాకారులను గుర్తించడం మరియు ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామ స్థాయి,మండల స్థాయి ల్లో సత్తా చాటిన వారు జిల్లా స్థాయికి ఆడాల్సి ఉంటుంది.15 ఏళ్లకు పైబడిన క్రీడాకారులు పురుషులు గానీ మహిళలు తమ సమీపంలోని గ్రామ/వార్డు సచివాలయంలో, వాలంటీర్ల ద్వారా నమోదు చేసుకున్నవారు ఈ ఆడుదాం ఆంధ్రా లో పాల్గొంటారు.ఇప్పటికే క్రీడా సామగ్రిని జిల్లాలకు తరలించారు అధికారులు. పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, ట్రోఫీలు, పతకాలు అందజేస్తారు. నియోజవకర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి విజేతలకు ప్రత్యేక నగదు బహుమతులు అందజే స్తారు.ఈ సందర్భముగా చౌడేపల్లి మండలం, ఏ.కొత్తకో ట లో క్రీడా ప్రాంగణం పూర్తిగా సిద్ధం చేయడం జరిగింది.



## తిరుమల భక్తులకు విజ్ఞప్తి..

**తిరుమల మేజర్ న్యూస్:** డిసెంబర్ 23 నుండి 2024 జనవరి 1వ తేదీ వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన సర్వ దర్శన టోకెన్లను జారీ సోమవారం ఉదయం 4.27 గంటలకు పూర్తి చేయడమైనది. తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, గోవిందరాజస్వామి సత్రాలు, భూదేవి కాంప్లెక్స్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, జీవకోన హైస్కూల్, బైరాగిపట్టెడలోని రామానాయుడు హైస్కూల్, ఎంఆర్ పల్లిలోని జడ్పి హైస్కూల్‌లో 90 కౌంటర్లలో 10 రోజులకు గాను 4 లక్షలకుపైగా సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లను సోమవారం ఉదయానికి జారీ చేయడం పూర్తయింది. తదుపరి సర్వదర్శనం టోకెన్లను జనవరి 2వ తేదీ నుండి ఇవ్వటం జరుగుతుంది. టోకెన్లు లేని భక్తులను దర్శనానికి అనుమతించరు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించగలరు.

# మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయి జయంతి వేడుకలు

గుడిపాల, మేజర్ న్యూస్ : గుడిపాల మండల కేంద్రంలో మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయి జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు చిట్టిబాబు ,సోమనాథ్ గౌడ్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ బడి పంతులు కొడుకు నుండి "భారతీయ జనతా పార్టీ" వ్యవస్థాపకులు పూర్తికాలం ప్రధానమంత్రిగా (1998-2004) పని చేసిన తొలి కాంగ్రెసేతర వ్యక్తిగా రికార్డులకెక్కి సంకీర్ణ ప్రభుత్వాన్ని కూడా తన పరిపాలన దక్షతతో సమన్వయం చేసుకుంటూ సమర్ధవంతంగా దేశ ప్రగతికి బాటలు వేసి రాజకీయాలకు అతీతంగా అందరి అభిమానాన్ని చూరగొన్న దివంగత మాజీ ప్రధానమంత్రి, భారత మాత ముద్దుబిడ్డ, భారతరత్న "మాన్యశ్రీ అటల్ బీహారి వాజ్ పేయి 99వ జయంతి సందర్భంగా గుడిపాల మండలం 197 రామాపురం, కిలారిపల్లి , చీలా పల్లి గుడిపాల క్రాస్, చిత్తపార గ్రామాలలో బిజెపి జండా ఎగురవేసి అటల్ బిహారీ వాజ్పాయ్ కి పుష్పాంజలి ఘటించడం జరిగింది. "జోహార్ అటల్ బిహారి, వాజ పేయి , జోహార్ జోహార్, అనే నినాదం చేశారు .కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా, సోమనాథ్ గౌడ్, ఏలుమలై , కుమార్ బాబు, శేఖర్, శరవణ, సుధీర్ కుమార్, నాటాం పెరుమాళ్, సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు



మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బిజెపి శ్రేణులు



## కొండ మల్లేశ్వర స్వామికి అభిషేక పూజలు

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మండలంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అభిషేక పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బియ్యపు మధుసూదన రెడ్డి..



రేణిగుంట మేజర్ న్యూస్: క్రిస్మస్ పర్వదిన సందర్భంగా సోమవారం రేణిగుంట ఎస్టి జాన్ లూథరిన్ చర్చ్, మరియు జెరూసలేం ప్రేయర్ టవర్ చర్చిలలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి. ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయన చిన్నారులతో మహిళతో కలిసి కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అనంతరం నిరుపేదలకు, వికలాంగులకు నూతన వస్త్రాలను, పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట గ్రామ పంచాయతి సర్పంచ్ నగేష్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, పంచాయతీ వార్డు సభ్యులు ఎంజీ రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు నాగరాజు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడ వాడల క్రిస్మస్ సంబరాలు..



కార్వేటినగరం( మేజర్ న్యూస్): క్రిస్మస్ సందర్భంగా వాడవా డలా ఘనంగా నిర్వహిం చారు. కుల మతాల అతీతంగా వేడుకల్లో పాల్గొన్నారు. చర్చల వద్ద వెలిగించి కురువొత్తులు వెలిగించి ప్రార్థన చేశారు. యేసు జననాన్ని తెలియజేసేలా ఏర్పాటు చేసిన బొమ్మలు ప్రత్యేకంగా ఆకర్షించింది. కార్వేటినగరం బీసీ కాలనీ వద్ద వలసిన బేతేలు షారోన్ చర్చి, యహోవా హిరే ప్రార్థన మందిరం, కార్ నోట్స్ చర్చి, అల్లా గుట్టసిఎస్ఐ చర్చి, సీఎస్ఏ కొల్లాగుంట, కార్వేటి నగరం మండలంలోని అన్ని చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీసీ కాలనీలో వెలసిన బేతేలు షారోన్ చర్చిలో ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి ఏసు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ యేసు సందేశం వివరించారు, కరుణామయుడు జనంతో ఈ రాత్రి పుణ్యతమై ఉంది, లోక రక్షకుడు చలన దీవెనతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు, వృద్ధులకు వందమందికి పైగా దుస్తులు పంపిణీ చేశారు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు, చర్చికి వచ్చిన విశ్వాసులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ఆశీర్వాదం, బాబు, సరోజినీ , అబ్రహం విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మండలంలో దుకాణాలకు సెలవు

బైరెడ్డి పల్లి మేజర్ న్యూస్ : నేడు అనగా 26 వ తేదీ ఆఖరి మంగళవారం మండలం లోని అన్ని దుకాణాలకు సెలవు కావున ప్రతి దుకాణదారుడు విధిగా దుకాణములు మూసి, సెలవుకు సహకరించి, మన వ్యాపారస్తుల ఐక్యతను చాటి చెప్పాలని కోరుచున్నామని బైరెడ్డిపల్లి మర్చంట్ అసోసియేషన్ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పండుగ వాతావరణంలో ఆడుదాం ఆంధ్రా..

### - అందరి సమన్వయంతో క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి : కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ : ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఏర్పాట్లు పండుగ వారతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాల ఏర్పాట్లపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అన్నివిభాగాల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 26 నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ క్రీడోత్సవాల ఏర్పాట్లు పండుగను తలపించేలా చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. నగరంలోని 102 సచివాలయాల పరిధిలో 29 క్రీడా మైదానాల్లో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో వంటి క్రీడలు నిర్వహిస్తారన్నారు. ఇప్పటికే సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి టీంలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయా సచివాలయాల పరిధిలో మ్యాప్ అయిన క్రీడా మైదానాల్లో అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాస్థాయి నుంచి సచివాలయాలకు క్రీడాసామగ్రి చేరిందన్నారు. ప్రతి క్రీడా మైదానం వద్ద అంపైర్లు ఏర్పాటు, పర్యవేక్షణ అధికారులను సైతం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. అందరూ అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు మార్గనిర్దేశనం చేసి పోటీలను విజయవంతం చేసేందుకు కృషిచేయాలన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో చేయాల్సిన ఏర్పాట్లు పక్కగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్, ఆర్.ఓ. సేతు మాధవ్, సూపరింటెండెంట్ రవి, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ మేనేజర్ సయ్యద్, డి.ఈ.లు, పి.ఈ.టి లు పాల్గొన్నారు.



## కబడ్డీ ఆడి నిరసన తెలిపిన అంగన్వాడీ కార్యకర్తలు

కార్వేటి నగరం (మేజర్ న్యూస్ ): కార్వేటినగరం మండల కార్యాలయ సముదాయం ప్రాంగణంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగనవాడి కార్యకర్తలు హెల్పర్లు 14వ రోజున కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా ఈరోజు అంగన్వాడి, కార్యకర్తలు హెల్పర్లు కబడ్డీ ఆడారు కబడ్డీ కబడ్డీ అనే కూతకు బదులుగా కనీస వేతనం కావాలి, గ్రాడ్యుటీ ఇవ్వాలి, ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలి, ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి అంటూ వినూత్నంగా నిరసన వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అనుసరించి వేతనాలను పెంచాలని మా సమ్మె కొనసాగుతున్న పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పని భారాన్ని ప్రభుత్వం పెంచిన మా కష్టాన్ని, మా సేవలను గుర్తించి ఉద్యోగ భద్రతతో పాటు కనీసం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం, వెదురు కుప్పం, కార్వేటినగరం, అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు, సిఐటియు నాయకులు ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.



## డిగ్రీ నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం

కుప్పం,మేజర్ న్యూస్: శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ విడుదల చేసిన నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్



పర్సన్ శాంతా నాగరాజ్ తెలిపారు.బి.కం (సి.ఏ) నందు చైత్ర 9.28 పాయింట్స్, వనిత 9.23 పాయింట్స్, చందన ప్రియా 9.05 పాయింట్స్.. బీఎస్సీ (ఎం.ఎస్.సి.ఎస్.) నందు ఎం.రూప 9.24 పాయింట్లు, హసీన 8.13 పాయింట్లు, బీఎస్సీ (ఎం.పి.సీ.ఎస్) నందు వి. కావ్య 8.93 పాయింట్స్, ఎం. రాజేశ్వరి 8.48 పాయింట్స్, బీఎస్సీ ( బిజెడ్సి) నందు ఎస్. దీప 8.9 పాయింట్స్, యం. తేజశ్రీ 8.73 పాయింట్స్, బి. బి. ఎ నందు పీ. లావణ్య 8.47 పాయింట్స్, సి. జీవ 8.40 పాయింట్స్ మర్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించారని తెలిపారు. అదేవిధంగా కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ సబ్జెక్టు మరియు కార్పొరేట్ అకౌంట్ నందు నలుగురు మంది విద్యార్థులు 10 కి 10 పాయింట్లు సాధించినట్లు తెలిపారు. ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ శాంతా నాగరాజు , ప్రిన్సిపాల్ డి. సుధారాణి లు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం
26 డిసెంబర్ 2023

# వేడుకగా క్రిస్మస్ సంబరాలు

## క్రైస్తవుల ప్రార్థనలతో పులకించిన చర్చిలు, మందిరాలు

## సేవా కార్యక్రమాలతో దాతృత్వాన్ని చాటుకున్న క్రైస్తవులు



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

లోకరక్షకుడు, శాంతిదూత యేసయ్య జన్మించిన రోజైన సోమవారం క్రిస్మస్ వేడుకలు జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. మానవాళికి దివ్య సందేశానిచ్చిన దైవకుమారుడు జన్మదినమైన క్రిస్మస్ నాడు సంబరాలకు జిల్లాలోని చర్చిలు సుందరంగా ముస్తాబయ్యాయి. జిల్లాలోని ప్రధాన చర్చిలు, క్రైస్తవ మందిరాలు పురాతన చర్చిలు, ప్రార్థనా మందిరాలు రంగు రంగుల విద్యుద్దీపాలంకరణలతో కొలువుదీరాయి. సోమవారం క్రిస్మస్ పర్వదినం కావడంతో ఆదివారం అర్థరాత్రి నుంచే చర్చిల్లో చేపట్టిన ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభమయ్యాయి. పలు చర్చిలలో కేక్ లు కట్ చేసి సంబరాలు జరుపుకుంటూ క్రైస్తవ సోదరులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రీస్తు జన్మదినం పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత భక్త శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా తిరుపతి నగరంలో ఈస్ట్ చర్చి, వెస్ట్ చర్చి, జగన్మాత చర్చిలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యేసు క్రీస్తు జన్మ వృత్తాన్ని తెలిపే సెట్టింగ్లు చూపలరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చర్చిల వద్ద పేదలకు అన్నదానాలు, బట్టలు పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వెస్ట్ చర్చి, సౌత్ ఆంధ్ర లూథరన్ ఈస్ట్ చర్చి, జగన్మాత చర్చల్లో ఫాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రార్థనలు చేస్తూ యేసయ్యను స్మరించుకున్నారు. యేసయ్య నడిచిన మార్గంలో ప్రజలందరూ కలిసి మెలిసి సయనిస్తూ శాంతిస్థాపనకు తోడ్పడాలని తెలియజేశారు. ప్రార్థనల అనంతరం ఒకరిని ఒకరు క్రిస్మస్ శుభాకా తెలుపుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ సందర్భంగా పలువురు ఆలపించిన యేసయ్య పాటలు, ఆటలు ఆకట్టుకున్నాయి. అలాగే ఖాదీకాలనీలోని జగన్మాత చర్చి, రాజన్న పార్క్ వద్దనున్న సౌత్ ఆంధ్ర లూథరన్ చర్చిలో ఆదివారం అర్థరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. కేక్ కట్ చేసి అందిరికీ పంచుతూ సంబరాలు జరుపుకున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి

**- సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా**

**- నిరుపేదలకు అన్నదానం**



**తిరుపతి, మేజర్ న్యూస్ :**

భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న నిర్వహించుకునే సుపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ నగర ఉత్తర మండల అధ్యక్షుడు పగడాల ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక లీలామహల్ కూడలి ప్రాంగణంలోనున్న వాసవి కన్యకా పరమేశ్వరి వారి నిత్య అన్నదాన ట్రస్టులో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాజ్పేయి చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సి చంద్రప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సామంచి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు వరప్రసాద్, పార్టీ నాయకులు అజయ్ కుమార్, లక్ష్మణ్, గుండాల గోపీనాథ్, పొన్నగంటి భాస్కర్, గుండాల నాయక్ తదితరులు కలిసి ఘనంగా నివాళు లర్పించి పూలతో సత్కరించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేసి మాజీ ప్రధాని వాజ్పేయి దేశం గర్వించదగ్గ నాయకుడని, దేశంలో సుపరి పాలనను అందించిన ఏకైక నాయకుడని కొనియాడారు. రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం దేశ ప్రజల పేదరికాన్ని పారద్రోల్లే విధంగా ఎన్నో పథకాలను అందజేసి నిరుపేదలను ధనికులుగా చేసిన గొప్ప నాయకుడు వాజ్పేయి అని గుర్తు చేశారు. కార్యక్రమ నిర్వాహకుడు పగడాల ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ నిరుపేదల కష్టాలను తెలుసుకున్న వాడే నిజమైన నాయకుడు అవుతాడని, దేశాన్ని పురోగమనంలో నడిపే పార్టీ భారతీయ జనతా పార్టీ అని కితాబిచ్చారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా వందల సంఖ్యలో పాల్గొన్న నిరుపేదలకు అధ్యక్షత వహించిన ముఖ్య అతిథుల చేతుల మీదుగా అన్నదానం నిర్వహించడం జరిగినది.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం అంగన్వాడీలు సమ్మె

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**



శ్రీకాళహస్తి నియోజకవర్గం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తమ న్యాయపరమైన డిమాండ్లు సాధన కోసం శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్టీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు అంగన్వాడీ నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 14వ రోజుకు చేరుకుంది. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య అంగన్వాడీలు సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచే గతి కూడా జగన్ ప్రభుత్వానికి లేకుండా పోయిందని విమర్శించారు. అంగన్వాడీల పట్ల సీఎం జగన్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా సమ్మె రెండు వారాలకు చేరుకోక ముందే స్పందించే వారిని అన్నారు. సుప్రీం నిబంధన మేరకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వలేకున్నా గానీ తెలంగాణ ప్రభుత్వానికన్నా రూ. వెయ్యి అదనంగా ఇస్తారన్న హామీనైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి,రేవతి, పుష్ప, సౌజన్య, రాజా, ఐఎఫ్టీయూ నాయకులు భారతి, సక్కుభాయమ్మ, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నేత

## ఘనంగా వాజపేయి జయంతి

**వాజపేయి పరిపాలన కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం : బిజెపి నేతలు వెల్లడి**



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

సుపరిపాలన అంటే ఎలా ఉంటుందో వాజపేయి పరిపాలనలో చూశామని, ఆ పరిపాలనను నేడు బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని ఆ పార్టీ అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ అన్నారు. భారత రత్న అవార్డు గ్రహీతఅటల్ బిహారీ వాజపేయి 99వ జయంతిని తిరుపతిలోని బిజెపి కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజపేయి జయంతిని పురస్కరించుకుని సుపరిపాలన దినోత్సవం గా జరుపుకున్నారు. అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోజు మనం అనుభవించే ప్రతి కేంద్ర ప్రభుత్వ పతకం కూడా వాజపేయి పరిపాలనలో కొనసాగించిందే అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి పంచాయతీకి తీసుకెళతామని తెలిపారు. ప్రతి పంచాయతీలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏ ఏ పతకానికి ఎంతేసి నిధులు మంజూరు చేశారు తెలిపేందుకు స్థానిక బీజేపీ నేతల సహకారంతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలు అటల్ బీహారీ వాజపేయి వ్రాసిన కవితలను చదివి వినిపించారు. సుపరిపాలన గురించి చర్చా గోష్ఠి కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప మాట్లాడుతూ వాజపేయి రాజకీయాలలో అజాత శత్రువు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రమణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధి భనుప్రకష్ రెడ్డి, జిల్లా ప్రధాన కర్యదర్శులు వరప్రసాద్, పెనుబాల చంద్రశేఖర్, రాయలసీమ డెవలప్మెంట్ కమిటి కో కన్వీనర్ డా శ్రీహరి, ముఖ్య అధికార ప్రతినిధి పోనగంటి భాస్కర్, మహిళ మొర్చ అద్యక్షులు వేదవతి రాయల్, అసెంబ్లీ కో కన్వీనర్ నాదముని, జిల్లా కార్యదర్శి డా నరేష్ బాబు, జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## షాలోమ్ ప్రేయర్ హౌస్ లో ప్రత్యేక ప్రార్థనలు

**తిరుపతి, మేజర్ న్యూస్ :**



నగరంలోని ఎస్వీ నగర్ లో ఉన్న షాలోమ్ ప్రేయర్ హౌస్ లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రేయర్ హౌస్ నిర్వాహకులు ఎం బి ఎస్ మన్యం, ఎం హేమలత ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మొదట బిషప్ రెవరెండ్ డేవర్ జాన్ వచ్చిన వారిని ఉద్దేశించి దేవుని వాక్యాలను చదివి వినిపించారు. అనంతరం షాలోమ్ ప్రేయర్ హౌస్ నిర్వాకులు ఎంబీఎస్ మన్యం, హేమలత లు మాట్లాడుతూ ఏసుప్రభువు తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షిస్తారనిపేర్కొన్నారు. కావున ఆయనకు ఏసు (యేసు అను శబ్దానికి రక్షకుడని అర్థము) అని చెప్పారు. ప్రజలను వారి పాపాల నుండి ఆయన రక్షించును రక్షకుడు ఏసు ఆజ్ఞ ప్రకారం నడుచుకుంటే మనప్రాణము ఉన్నంతవరకు యేసు మనకు రక్షకుడుగా ఉంటారని బోధించారు. ఏసు మన రక్షణకు తోడుగా (ఇమ్మానుయేల్ ) అవును అనే మాటకు తోడుగా ఉంటారని చెప్పారు కావున ఆయనకు యేసు శబ్దమునకు రక్షకుడు అనే అర్థము వచ్చునని పేర్కొన్నారు. అనంతరం 200 మంది పేదలకు అన్నదానం, వస్త్ర దానం చేశారు. ఈ ప్రార్థనలలో రజిని, కాంతమ్మ, యమునా, గ్లోరీ, అనూష మునెమ్మ కస్తూరి బ్రదర్ శామ్యూల్, ప్రియదర్శిని ప్రియాంక, సలోమి, బిందుపాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో నేడే వంగవీటి రంగ విగ్రహం ఆవిష్కరణ

**- దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**

శ్రీకాళహస్తి పట్టణం ఏరియా ఆసుపత్రి వద్ద వంగవీటి రంగా కాశ్య విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజక వర్గం బలిజ సోదర , సోదరీ మణులుకు, బలిజ కుల పెద్దలకు, బలిజ యువతకు హాజరు అవ్వాలని కోరారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనర్గాలు అభ్యున్నతికి , బలిజ కులస్తులను ఐక్యత కొరకు ,సంఘటిత శక్తిగా ఎదుగుదలకు అవిరళ కృషి చేసిన ధైర్యశాలి, ఒకే ఒక్క మొనగాడు, ప్రభుత్వానికీ వ్యతిరేకంగా బలహీన వర్గాలకు ఇంటి పట్టాలు ఇప్పించేందుకు నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంలో అతి కిరాతకంగా. 26/12/1988 లో హత్య గావింపబడిన వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహ ఆవిష్కరణ మంగళ వారం 9 గం,,లకు స్థానిక ఏరియా ఆసుపత్రి సమీపంలో శాసన సభ్యులు బియ్యపు మధుసూ దన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. కావున మన బలిజ సోదర సోదరీ మణులు,బలిజ పెద్దలు, బలిజ యువత అందరూ రాజకీయ పార్టీలుకు అతీతముగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటూ. ఇదే మా ఆహ్వానంగా భావించి అందరూ సహకరించాలని కోరారు

## త్యాగరాజ స్వామి సంగీత మహోత్సవాలకు ఆహ్వానం

**తిరుపతి, మేజర్ న్యూస్ :**



తిరుపతి వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024, జనవరి 6, 7 తేదీలలో తిరుపతిలో నిర్వహించనున్న శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి వారి సంగీత మహోత్సవాలకు తరలి రావాలని కోరుతూ ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్ ఉమ ముద్దు బాలకు, అలాగే అధ్యాపకులకు తిరుపతి వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం కరపత్రాలను అందించి ఆహ్వానించారు. సోమవారం ఎస్వీ సంగీత, నృత్య కళాశాలలో కలిసి త్యాగరాజ స్వామి వారి సంగీత మహోత్సవాల ఆహ్వాన పత్రికలను వారికి అందజేశారు. 6 నుంచి 7:15 గంటల మధ్య సాక్సో ఫోన్ కచేరి ఉంటుందని, రాత్రి 7. 30 నిమిషాలకు సభా కార్యక్రమం జరుగుతుందని వివరించారు. రాత్రి 8 గంటలకు కళాకారులకు, కళాభిమానులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం 8 నుంచి 10 గంటల మధ్య గాత్రకచేరి జరుగుతుందని, ఆ తర్వాత రాత్రి 10 గంటల నుంచి 7 తేదీ ఉదయం 4 గంటల వరకు అంతర్జాతీయ ప్రఖ్యాత నాదస్వర డోలు విద్వంసులచే గొప్ప నాదస్వర డోలు కచేరి జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వి.సత్య నారాయణ, హెచ్.ఐ. ఈశ్వరమ్మ, ఎస్.ముని రత్నం, ఆర్.కృష్ణ రావు, లక్ష్మీ సువర్ణ, ఎం. రామచంద్రయ్య, ఎన్.నటరాజ, ఈ. నాగరాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు బట్టల పంపిణీ



**తిరుపతి మేజర్ న్యూస్ :**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఏర్పేడు లోని డిబేట్ ఆసుపత్రిలో కుష్టు రోగులకు సోమవారం హాస్పిటల్ అడిషనల్ డైరెక్టర్ మరియు ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ వై ప్రవీణ్ నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఆసుపత్రిలో కొత్తగా నిర్మించిన ఓపి భవనం, వార్డులలో అన్ని జబ్బులకు వైద్య సదుపాయాలను అందజేస్తున్నామన్నారు. ఈ ఆస్పత్రిలో 24 గంటలు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉంటారని కావున చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఆసుపత్రి ఆవరణంలో 24 గంటలు ఉచిత అంబులెన్స్ సిద్ధంగా ఉంటుందని ఆయా ప్రాంతాల ప్రజలు ఉచితంగా వినియోగించుకోవచ్చునన్నారు. ఈ ఆస్పత్రి దాదాపు 50 సంవత్సరాల నుంచి పేద ప్రజలకు పేదరోగులకు వైద్య సేవలు అందించడం జరుగుతోందని ఎలమంచిలి ప్రవీణ్ చెప్పారు.